రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

డిసెంబరు 24, 2013

# కాంగ్రెస్, ఎ.ఎ.పి. ల వైవిధ్యం

**అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

కాంగ్రెస్, ఎ.ఎ.పి. ల బాంధవ్యం నిజంగా ఎటువంటిది? ఎ.ఎ.పి., కాంగ్రెస్ యొక్క బి-టీం అని చాలామంది అన్నారు. కానీ నిజం మరోలా ఉన్నది. ఇప్పటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ, ఎ.ఎ.పి. కి బి-టీం లా వ్యవహరించేందుకు సిగ్గుచేటయినా, దానికి సిద్ధపడింది. వారిద్దరి మధ్య సంబంధంను మరోలా వ్యాఖ్యానించవచ్చు.

ఢిల్లీలో బీజేపి ఏకైక పెద్ద పార్టీగా ఆవిర్భవించినప్పటికీ అది 32 స్థానాల్లో మాత్రమే గెలిచింది. అది నికరంగా 36 మంది ఎం.ఎల్.ఎ. ల మద్దతు సంపాదిస్తే తప్ప ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోమని స్పష్టం చేసింది. తక్షణం రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నరు ముందు ఈ లెక్కల వివరాలను ఉంచింది. ప్రతిపక్షంలో కూర్చొనేందుకైనా లేక మరోసారి ఎన్నికలను ఎదుర్కొనేందుకైనా తమ సంసిద్ధతను వ్యక్తం చేసింది.

ఆ ఎన్నికల్లో ఎ.ఎ.పి. 28 సీట్లను మాత్రమే సంపాదించింది. ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు కావలసిన బలం వారివద్ద లేదు. కానీ వారు ఢిల్లీలో ప్రభుత్వం ఏర్పాటుచేయడం ద్వారా దేశం మొత్తంలో వారి పరపతిని పెంచుకోవాలన్న తాపత్రయం కనిపిస్తున్నది. ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో, ఎట్టి పరిస్తితుల్లోనూ కాంగ్రెస్ మద్దతును తీసుకోమనే వారిచ్చిన మాటను తప్పారు.

ఇటీవలి ఎన్నికల్లో పూర్తిగా నష్టపోయింది కాంగ్రెస్ పార్టీ. దానికి ఎనిమిది స్థానాలు మాత్రమే లభించాయి. ఎన్నికల్లో దాని నాయకత్వం చాలావరకు ఓడిపోయారు. మరోసారి ఎన్నికలంటే కాంగ్రెస్ వల్ల కానిపని. ఈ పరిస్తితి నుండి కోలుకోవడానికి సమయం అవసరం. ఇప్పుడు ఢిల్లీలో ప్రభుత్వం గనుక ఏర్పాటు చేయకపోతే మరోసారి ఎన్నికలు లోక్ సభ ఎన్నికలతో పాటు జరుపుతారు. అటువంటి నేపథ్యంలో, వారు 'మోడీ ప్రభంజనాన్ని' కూడా ఎదుర్కోవలసి వచ్చేది. ఆ ఎన్నికలలో ప్రధాన పోటీ బీజేపి, ఎ.ఎ.పి. ల మధ్య ఉంటే కాంగ్రెస్ ఇంకా అధోగతి పాలయ్యే అవకాశం ఉన్నది.

ఈ నేపధ్యంలో రెండు విరుద్ధమైన అభిప్రాయాలు ఒకటి అవ్వవలసి వచ్చింది. ఎ.ఎ.పి. ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ యెక్క ఎనిమిది మంది ఎం.ఎల్.ఎ. ల మద్దతు అవసరం. వారి ఎం.ఎల్.ఎ. లు చీలిపోకుండా చూసేందుకు ప్రభుత్వ ఏర్పాటు సహాయ పడుతుంది. దేశ రాజధాని నగరంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ద్వారా దేశంలో వారి పరపతి పెరుగుతుందని వారి అభిప్రాయం. అటువంటి ప్రభుత్వం ఎక్కువకాలం మానలేదని ఎ.ఎ.పి. కి తెలుసు. అందువలన అది ఒక లెక్క ప్రకారం నడుచుకొంటున్నది. ఒక వైపు కాంగ్రెస్ ను కించపరుస్తూనే, దాని మద్దతును తీసుకొంటున్నది. మరోవైపు కాంగ్రెస్ మరొక ఎన్నికల ఓటమిని తప్పించుకొనేందుకుగాను అవహేలనను సహించడానికి నిర్నయించింది. ఎ.ఎ.పి. కి మద్దతును కొంత కాలం కొనసాగిస్తే, ఢిల్లీ ఎన్నికలను కొంతకాలం ఆలస్యం చేయడం ద్వారా దానికి కోలుకోవడానికి కావలసిన సమయం దొరుకుతుందని దాని ఆశ. అలా ఎ.ఎ.పి., కాంగ్రెస్ లు రెండూ వారి స్వలాభంకోసం ఈ రాజకీయ సదుపాయాన్ని ఎంచుకోన్నాయి. ఎత్తుగడలతో ఒకరు మరొకరిపై పైచేయి సాధించాలని ఆశిస్తున్నారు. ఎ.ఎ.పి. కొన్ని తప్పులు చేస్తే, మునుపు వారు కోల్పోయిన ప్రజాదరణను తిరిగి పొందవచ్చని, ఆ తరువాత ఎన్నికలు ఎదుర్కోవచ్చని, కాంగ్రెస్ ఆశిస్తున్నది. తాము ఒక స్వల్పకాలీన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎ.ఎ.పి. కి తెలుసు. ముఖ్యంగా ఢిల్లీ లో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ద్వారా దేశ వ్యాప్తంగా దాని పరపతిని పెంచుకొనే ఆశతో, 'కాంగ్రెస్ మద్దతును తీసుకొనేది లేదు' అనే తమ సిద్ధాంతాన్ని ఇప్పటికే విడనాడింది. ఈ రెండు పార్టీలూ కలిసి అసెంబ్లీలో ఆధిక్యతతో ప్రభుత్వ ఏర్పాటుకు పూనుకొంటే, వారిలో ఒక్క పార్టీ మాత్రమే సుపరిపాలన కోసం, ఢిల్లీ ప్రజలు దీనివలన ఇబ్బందిపడ కూడదని ప్రాకులాడుతున్నది.

..............................